ఈనాడు
తూర్పుగోదావరి
గురువారం 16 ఆగస్టు 2018 .. 16 పేజీలు

# విద్యాలయాల్లో వేడుక

**జే**ఎన్‌టీయూకే ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో రెక్టార్ ప్రొ కె.పూర్ణానందం ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడి తమ జీవితాలను బలిదానం చేసిన



జేఎన్‌టీయూకేలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న రెక్టార్ పూర్ణానందం

ప్రతి నాయకుడికి నివాళులర్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో తీవ్రవాదం, పేదరికం, లంచగొండితనం, కాలుష్యం, నిరక్ష్యరాస్యత మొదలైన సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని, దీనిని విద్యావంతులు, మేధావులు పరిష్కార మార్గాలను చూపాలన్నారు. మోదీ నినాదమైన డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా సాకారమయ్యేందుకు విశ్వవిద్యాలయాలు నాలెడ్జ్ హబ్‌లుగా రూపొందాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి విజన్ 2020 లక్ష్యాన్ని నిజం చేసేందుకు విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి అంశాలపై తర్ఫీదునివ్వాలన్నారు. తక్కువ వ్యయంతో విద్య, ఆరోగ్య పరిరక్షణ, గ్రామీణ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఐటీ ఉపయోగాలు మధ్య తరగతి కుటుంబాలకు అందేలా బావి ఇంజినీర్లు తమవంతు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, యూసీఈకే ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు, బోధన, బోధనేతర అసోసియేషన్ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**స్వాతంత్ర్య వేడుకలు విద్యాలయాల్లో సందడిగా సాగాయి. జాతీయ గీతాల ఆలపన, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శలు, అతిథుల ఆకట్టుకునే ప్రసంగాలు, చిన్నారుల ముచ్చటైన వేషధారణలతో సందడంతా బాలలదే అనేలా వేడుకలు సాగాయి. వర్షానికి సైతం లెక్కచేయకుండా విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.**

– న్యూస్‌టుడే బృందం